## 14న లోక్ అదాలత్

కామారెడ్డి, డిసెంబర్ 3 : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కామారెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ సీహెచ్ వీఆర్ఆర్ వరప్రసాద్ అన్నారు. బార్ అసోసియేషన్‌లో న్యాయవాదులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కరించడానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో అడిషనల్ జిల్లా జడ్జి లాలసింగ్ శ్రీనివాస్ నాయక్, సెక్రెటరీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నాగరాణి, సుధాకర్, జూనియర్ సివిల్ జడ్జి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సూపరింటెండెంట్ చంద్రసేన్ రెడ్డి పాల్గొన్నారు.

## బాబూ రాజేంద్రప్రసాద్ జయంతి

బాబూ రాజేంద్రప్రసాద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

నస్రుల్లాబాద్, నవంబర్ 3 : బీర్కూర్‌లోని ప్రాథమిక పాఠశాలలో బాబూ రాజేంద్రప్రసాద్ జయంతిని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టీజీవో నూతన కమిటీ ఎన్నిక

కామారెడ్డి, డిసెంబర్ 3 : తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం కామారెడ్డి జిల్లా యూనిట్ అసోసియేషన్ ఎన్నికలు 2024-25 నుంచి 2026-27 మూడు ఏండ్ల కాలపరిమితికిగాను ఎన్నికల అధికారి శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, అసోసియేట్ ప్రెసిడెంట్ శ్యాంకుమార్, ట్రెజరర్‌గా ఉపేందర్‌రెడ్డి హాజరయ్యారు. జిల్లా అధ్యక్షుడుగా దేవేందర్, కార్యదర్శిగా సాయిరెడ్డి, ఉపాధ్యక్షులుగా నీలం లింగం, రాజలింగం, సంతోష్ రెడ్డి, సెక్రెటరీగా సాయిరెడ్డి, జాయింట్ సెక్రెటరీలుగా వడ్ల రమేశ్, నర్సింహులు, జ్యోతి, కోశాధికారిగా భూమయ్య, ఆర్గనైజింగ్ సెక్రెటరీ నిజాం, పబ్లిసిటీ సెక్రెటరీగా మౌనికరెడ్డి, ఆఫీసర్ సెక్రటరీగా శ్రీనివాస్, కల్చరల్ సెక్రెటరీగా ప్రశాంత్ రెడ్డి, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ సెక్రెటరీగా సుధాకర్, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లు తురాబుద్దీన్, ఠాకూర్, శశికిరణ్, సవితారెడ్డిని, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం ప్రమాణ స్వీకారం చేయించారు.

ప్రమాణ స్వీకారం చేస్తున్న టీజీవో నూతన కమిటీ సభ్యులు

# దివ్యాంగులను పెండ్లి చేసుకుంటే రూ.లక్ష

- కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్
- ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

కామారెడ్డి, డిసెంబర్ 3 : సకలాంగులు దివ్యాంగులను పెండ్లి చేసుకుంటే రూ.లక్ష ఇన్సెంటీవ్ ఇవ్వనున్నట్లు కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని దివ్యాంగుల కోసం 48,446 ధ్రువీకరణ పత్రాలను అందజేశామన్నారు. వివిధ రుణాలు అందిస్తున్నామని చెప్పారు. జిల్లాలో సుమారు 18 వేల మందికి ప్రతి నెలా 7.26 కోట్ల రూపాయల పింఛన్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. 14 మందికి స్కూటర్లు, ఎనిమిది మందికి వీల్ చైర్స్ అందించామని అన్నారు. ఎలిస్కో క్యాంపులను నిర్వహించేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించడంలో రాష్ట్రంలోనే నాల్గో స్థానంలో ఉన్నామన్నారు. సదరం క్యాంపు స్లాట్లను 650 కి పెంచామని తెలిపారు. అనంతరం దివ్యాంగులకు నిర్వహించిన పలు పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్, జిల్లా సంక్షేమ అధికారి చందర్ నాయక్, దివ్యాంగుల యూనియన్ నాయకులు, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

**మంత్రి కృష్ణారావు పర్యటకు అన్ని ఏర్పాటు చేపట్టాలి**

ఈ నెల 5వ తేదీన మంత్రి జూపల్లి కృష్ణారావు జిల్లా పర్యటన నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయా శాఖల అధికారులను కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ ఆదేశించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్లు, సబ్ కలెక్టర్లతో కలిసి మంత్రి పర్యటన ఏర్పాట్లు, ధాన్యం సేకరణ సమగ్ర కుటుంబ సర్వే ఆన్‌లైన్ ఎంట్రీలపై మంగళవారం సమీక్షించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, విక్టర్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా సహకార అధికారి రాంమోహన్, జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున్, సహాయ పౌరసరఫరాల అధికారి నరసింహారావు, సీపీవో రాజారాం, జిల్లా విద్యాశాఖాధికారి రాజు, జిల్లా మార్కెటింగ్ అధికారి రమ్య, మున్సిపల్ డిప్యూటీ ఈఈ వేణు గోపాల్, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోశవ్వకు రాష్ట్రస్థాయి అవార్డు

అవార్డు తీసుకుంటున్న పోశవ్వ

కామారెడ్డి, డిసెంబర్ 3 : హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్య హస్తం ట్రస్ట్ ద్వారా కామారెడ్డికి చెందిన చింతల పోశవ్వ చేస్తున్న గో ఆధారిత గో ఉత్పత్తుల గాను స్టేట్ లెవల్ బెస్ట్ అవార్డు తోపాటు రివార్డును మంత్రి సీతక్క చేతుల మీదుగా మంగళవారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తాము చేస్తున్న సేవలకు గుర్తింపుగా అవార్డు రావడం సంతోషంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో డీసీబుల్ వెల్ఫేర్ చైర్మన్ ముత్తినేని వీరయ్య వర్మ, కమిషనర్ శైలజ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ చెట్లను సంరక్షించాలి

చెట్లను పూజిస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు

మాచారెడ్డి, డిసెంబర్ 3 : సమాజంలో ప్రతి ఒక్కరూ చెట్లను పరిరక్షిస్తేనే భవిష్యత్ తరాల మనుగడ సాధ్యమవుతుందని ఆర్ఆర్ టాలెంట్ పాఠశాల ప్రిన్సిపాల్ నరేందర్‌రెడ్డి అన్నారు. పాల్వంచ మర్రిలోని పాఠశాలలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవెల్యూషన్ ఆధ్వర్యంలో పర్యావరణంపై విద్యార్థులకు మంగళవారం అవగాహన కల్పించారు. పాఠశాలలో ఉన్న 250 చెట్లల్లో ఒక చెట్టును మాతృచెట్టుగా ఎన్నుకొని పూజించారు. కార్యక్రమంలో సునిల్‌రెడ్డి, రాంరెడ్డి, సంతోష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు అవగాహన

ఆటో డ్రైవర్ల తో మాట్లాడుతున్న డీఎస్పీ నాగేశ్వర్ రావు

భిక్కనూరు, డిసెంబర్ 3 : ఆటో డ్రైవర్లు రోడ్డు నిబంధనలు పాటించాలని డీఎస్పీ నాగేశ్వర్‌రావు అన్నారు. మండలంలోని జంగంపల్లి గ్రామంలో ఉన్న వాసవి గార్డెన్‌లో మంగళవారం మండలంలోని ఆటో డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సీఐ సంపత్ కుమార్, ఎస్సై సాయికుమార్, సర్కిల్ పరిధిలోని ఎస్సైలు పోలీసు సిబ్బంది, ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి

చెక్కును అందజేస్తున్న వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి

బాన్సువాడ, డిసెంబర్ 3 : మహిళలు వ్యాపారాలు చేసి ఆర్థికంగా ఎదగాలని రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. బాన్సువాడ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ.రెండు కోట్ల చెక్కును అందజేశారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ గంగాధర్, రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు అంజిరెడ్డి, నార్ల సురేశ్ గుప్తా, ఎజాస్, అసద్, అఫ్రోజ్ తదితరులు ఉన్నారు.

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన రంగోళి, మెగా వైద్య శిబిరాన్ని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ పరిశీలించారు.

– కామారెడ్డి, డిసెంబర్ 3

## 7 నుంచి కబడ్డీ పోటీలు

కామారెడ్డి, డిసెంబర్ 3 : 71వ సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ కబడ్డీ చాంపియన్ షిప్ ఉమెన్స్-2024 పోటీలను ఈ నెల 7 నుంచి 10వ తేదీ వరకు హైదరాబాద్‌లో నిర్వహించనున్నాట్లు కబడ్డీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలకు కామారెడ్డి జిల్లా ఉమెన్స్ కబడ్డీ జట్టుకు ఈ నెల 5వ తేదీన జిల్లా కేంద్రంలోని లయోల పాఠశాలలో సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొనేవారు కబడ్డీ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ భాస్కర్‌రెడ్డి (93985 71110 ఫోన్ నంబర్)కి రిపోర్ట్ చేయాలని సూచించారు.

## వ్యాస రచన పోటీలో ప్రతిభ

మాచారెడ్డి,డిసెంబర్ 3 : మండలంలోని లచ్చాపేట జడ్పీ హెచ్ఎస్ లో చదువుతున్న రిషిత రాష్ట్రస్థాయి వ్యాస రచన పోటీలో పాల్గొని ప్రతిభ కనబర్చి ప్రశంసాపత్రం అందుకున్నట్లు ప్రధానోపాధ్యాయుడు లక్కిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రస్థాయిలో 'తరగని శక్తి వనరులు' అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలో సత్తా చాటినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిని అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ భవనీ, గ్రామస్తులు అభినందించారు.

## కేకేవైను నేషనల్ హైవేగా పరిగణించాలి

మంత్రి వెంకట్‌రెడ్డిని కలిసిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే

ఎల్లారెడ్డి రూరల్, డిసెంబర్ 3: కేకేవై హైవేను నాలుగులైన్ల రోడ్డుగా మార్చి నేషనల్ హైవేగా పరిగణించాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కోరారు. మంగళవారం మంత్రి స్వగృహంలో ఆయనను కలిసిన ఎమ్మెల్యే నియోజకవర్గం గురించి మాట్లాడారు. స్పందించిన మంత్రి దీనిపై కేంద్ర జాతీయ రహదారుల రవాణా శాఖ మంత్రి నితిన్‌గడ్కరీతో చర్చిస్తానని హామీ ఇచ్చారు. ఈ రహదారిని జాతీయ రహదారిగా మార్చుటకు కావలసిన ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి పంపాల్సిందిగా మంత్రి అధికారులకు సూచనలు జారీచేశారని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు తెలిపారు.

## నాణ్యమైన భోజనం తయారు చేయాలి

మహ్మద్‌నగర్ విద్యావనరుల కేంద్రంలో అవగాహన కల్పిస్తున్న ఎంఈవో అమర్‌సింగ్

నిజాంసాగర్, డిశంబర్ 3 : నిజాంసాగర్, మహ్మద్‌నగర్ మండలాల్లో మధ్యాహ్న భోజన నిర్వాహకుల సమావేశం మంగళవారం నిర్వహించారు. సమావేశాల్లో ఎంఈవోలు తిరుపతి రెడ్డి, అమర్‌సింగ్ మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ వహించి నాణ్యమైన భోజనాన్ని తయారు చేయాలన్నారు. వంట సామగ్రి, బియ్యం ఎలా నిల్వ చేసుకోవాలి, ఎటువంటి వంట సామగ్రి ఉపయోగించాలో వివరించారు. వంట పాత్రలు, గదులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు. భోజన నిర్వాహకులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో రెండు మండలాల కాంప్లెక్స్ పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, అన్ని పాఠశాలల హెచ్ఎంలు, సీఆర్పీలు, వంట నిర్వాహకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★ డిచ్‌పల్లి టు ఆర్మూర్ వెళ్లే మెయిన్ రోడ్ నుండి 50 మీటర్ల దూరంలో మార్కెట్ దగ్గర 24x76 = 202 Sq.yards. మరియు 34x27 = 102 Sq.yds. ప్లాట్లు అమ్మకానికి కలవు. Ph: 9396411685, 9493984827.

NT-326605

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే, ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

### ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

పెద్ద కొడప్‌గల్, డిసెంబర్ 3 : మండల పరిషత్ కార్యాలయంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. శివాపూర్ గ్రామ కార్యదర్శిగా పని చేస్తున్న దివ్యాంగుడు మాస్నారెడ్డిని గ్రామ కార్యదర్శులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు.

### లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

గాంధారి, డిసెంబర్ 3: మండలంలోని పెద్ద గుజ్జల్ తండా, చిన్న గుజుల్‌తండా, దుర్గం, సోమారం తండా, బీర్మల్‌తండా, చద్మల్ తండా, దుబ్బ తండా, నేరల్ తండాల్లో కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను మంగళవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. గ్రామాల్లోని లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పరమేశ్, నాయకులు మోహన్‌నాయక్, బాలయ్య, దశరథ్ నాయక్, బాబా, నర్సింగ్, గణేశ్ ఉన్నారు.

# ఆశ కార్యకర్తల నిరసన

లింగంపేట మండల వైద్యాధికారిణికి వినతి పత్రం అందజేస్తున్న ఆశ కార్యకర్తలు

లింగంపేట, డిసెంబర్ 3: తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ ఆశ కార్యకర్తలు మంగళవారం మండల వైద్యాధికారి హిమబిందుకు వినతి పత్రం అందించారు. రాష్ట్ర వ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న ఆశ కార్యకర్తలకు 18వేల రూపాయల వేతనం, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ ఏడాదిక్రితం ఆరోగ్య శాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించామన్నారు. ఆ సమయంలో కమిషనర్ స్పందించి బీమా తోపాటు ఖర్చులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తామని హామీ ఇచ్చినా అమలుకు నోచుకోలేదన్నారు. వచ్చే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశ కార్యకర్తలకు 18వేల రూపాయల వేతనంతో ఉద్యోగభద్రత కల్పించాలని కోరారు. కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

**రెమ్యునరేషన్ వెంటనే మంజూరు చేయాలి..**

ఎల్లారెడ్డి రూరల్, డిసెంబర్ 3: పెండింగ్‌లో ఉన్న రెమ్యునరేషన్ వెంటనే మంజూరు చేయాలని ఆశవర్కర్లు మంగళవారం నిరసన తెలిపారు. పట్టణంలోని సీహెచ్‌సీ దవాఖాన ఎదుట మధ్యాహ్న సమయంలో ఆశవర్కర్ల మండల అధ్యక్షురాలు మంజుల ఆధ్వర్యంలో డాక్టర్ శ్రవణ్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. లెప్రసీ సర్వే చేసినందుకు గాను ఆశవర్కర్లకు ఇచ్చే రెమ్యునరేషన్ పెండింగ్‌లో ఉన్నదని, ఆ రెమ్యునరేషన్ రూ. 2వేల 800 వెంటనే మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండలస్థాయి ఆశవర్కర్లు పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని ఎడ్యుకేషనల్ హబ్‌గా తీర్చిదిద్దుతా

నిజాంసాగర్‌లో నూతన రేషన్ షాపును ప్రారంభిస్తున్న జుక్కల్ ఎమ్మెల్యే

మద్నూర్, డిసెంబర్ 3 : జుక్కల్ నియోజకవర్గాన్ని ఎడ్యుకేషనల్ హబ్‌గా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని మార్కెట్ కమిటీలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరైందని, ఈనెల 5న జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణరావు చేతులమీదుగా మద్నూర్‌లో భూమి పూజ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అనంతరం నూతనంగా మంజూరైన రేషన్ షాపులను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సౌజన్య, తహసీల్దార్ ముజీబ్, నాయకులు సాయిపటేల్, హన్మాండ్లుస్వామి, రాంపటేల్, ప్రజ్ఞకుమార్, రమేశ్, రాములు, గోపి, సాయిలు తదితరులు ఉన్నారు.

**నూతన రేషన్ షాపు ప్రారంభం..**

నిజాంసాగర్, డిసెంబర్ 3 : మండల కేంద్రంలో నూతనంగా మంజూరైన రేషన్ షాపును జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు, పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్‌కుమార్ మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో నిజాంసాగర్, మహ్మద్‌నగర్ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలె మల్లికార్జున్, రవీందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బిచ్కుందలో..**

బిచ్కుంద, డిసెంబర్ 3 : మండల కేంద్రంలో నూతనంగా మంజూరైన రేషన్ షాపులను ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందుబాటులో ఉన్న రేషన్ షాపులను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శంకర్, పుల్కల్ మాజీ సొసైటీ చైర్మన్ వెంకట్ రాంరెడ్డి, గుండె నమ్లి మాజీ ఎంపీటీసీ సిద్రాం పటేల్, గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**మంజూరైన లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు ఇస్తాం..**

పెద్ద కొడప్‌గల్, డిసెంబర్ 3 : డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు ఇస్తామని ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు భరోసా ఇచ్చారు. పిట్లం మండల కేంద్రంలోని ఎల్లమ్మ కుచ్చలో నిర్మాణంలో ఉన్న ఇండ్లు, ఖాళీగా ఉన్న స్థలాన్ని మంగళవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మనోజ్‌కుమార్, సీనియర్ నాయకులు రాంరెడ్డి, మోహన్‌రెడ్డి, జె.హన్మాండ్లు, బోడ్ల రాజు, అధికారులు పాల్గొన్నారు.

## 'మత్తు పదార్థాలకు బానిస కావద్దు'

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సై

లింగంపేట, డిసెంబర్ 3: యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని లింగంపేట ఎస్సై సుధాకర్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారి జీవితాలు నాశనం చేసుకుంటున్నారన్నారు. ఉన్నత లక్ష్యం నిర్దేశించుకొని, చదివి జీవితంలో స్థిరపడాలని పేర్కొన్నారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడపవద్దని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపి యువత ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని సూచించారు.

## నిరవధిక సమ్మెకు సిద్ధమైన ఉద్యోగులు

నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న సమగ్రశిక్షా ఉద్యోగులు

ఎల్లారెడ్డి రూరల్, డిసెంబర్ 3: మండలంలోని విద్యాశాఖలో పని చేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులు మంగళవారం నిరసన తెలిపి నిరవధిక సమ్మెకు సిద్ధమయ్యారు. సమగ్రశిక్ష ఉద్యోగులందరూ కలిసి స్థానిక కస్తూర్బా పాఠశాలలో భోజన విరామ సమయంలో నిరసన ప్రకటించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, కేజీబీవీ ప్రిన్సిపాల్ వీణాబాయి, సమగ్రశిక్షా ఉద్యోగులు అశోక్, కాశీరాం, విజయ్, మహేశ్, దత్తాద్రి, మహిపాల్, విజయలక్ష్మి, రత్నయ్య, వనజ, సుజాత, అరుణ, లక్ష్మణ్, పద్మ, నాన్‌టీచింగ్ సిబ్బంది ఉన్నారు.

## మద్యానికి బానిసై ఒకరి ఆత్మహత్య

గాంధారి, డిసెంబర్ 3: తాగుడుకు బానిసై ఒకరు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని సర్వపూర్ గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. గాంధారి ఎస్సై ఆంజనేయులు తెలిపిన ప్రకారం.. సర్వపూర్ గ్రామపంచాయతీలో కార్మికుడుగా పనిచేస్తున్న ముదెల్లి పోచయ్య కొన్నేండ్లుగా తాగుడుకు బానిసై భార్య వినోదను వేధిస్తున్నాడు. ఈ క్రమంలో మంగళవారం సైతం తాగుడుకోసం భార్యను డబ్బులు ఇవ్వాలని గొడవపడ్డాడు. దీంతో భార్య బయటికి వెళ్లి ఇంటికి తిరిగి వచ్చే సరికి ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య వినోద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## యువతి అదృశ్యం

అఖిల (ఫైల్‌ఫొటో)

లింగంపేట, డిసెంబర్ 3: మండలంలోని బాణాపూర్ గ్రామానికి చెందిన బెస్త అఖిల అదృశ్యమైనట్లు ఎస్సై సుధాకర్ మంగళవారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. అఖిల తల్లిదండ్రులు సుజాత, సాయిలు ఇద్దరు కలిసి సోమవారం మాచారెడ్డి మండలంలోని చుక్కాపూర్ గ్రామంలో విందుకు వెళ్లారు. ఉదయం వెళ్లి సాయంత్రం ఇంటికి చేరుకున్న సమయంలో అఖిల ఇంటి వద్ద కనిపించలేదు. ఆమె కోసం బంధువుల వద్ద, చుట్టుపక్కల గాలించినా ఆచూకీ లభించలేదు. తండ్రి సాయిలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నామని, ఆచూకీ తెలిసిన వారు స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై కోరారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

పెద్ద కొడప్‌గల్, డిసెంబర్ 3 : పేకాట స్థావరాలపై పోలీసులు దాడిచేసిన ఘటన పిట్లం మండలంలోని చిన్నకొడప్‌గల్ గ్రామ శివారులో చోటుచేకుంది. ఎస్సై రాజు తెలిపిన ప్రకారం.. చిన్న కొడప్‌గల్ గ్రామ శివారులో పేకా ఆడుతున్నారని పక్కా సమాచారం మేరకు సోమవారం రాత్రి పేకాట స్థావరాలపై దాడి చేసి ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.8వేల 310, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసిన్నట్లు ఎస్సై రాజు తెలిపారు.

## రుణమాఫీ కాలేదు.. సంబురాలు ఎందుకో !

నాగిరెడ్డిపేట్, డిసెంబర్ 3: మండలంలోని తాండూర్, మాల్తుమ్మెద సొసైటీలు, యూనియన్ బ్యాంక్ గోపాల్‌పేట్, గ్రామీణ బ్యాంకు ధర్మారెడ్డిలో మొత్తం 2,475 మంది రైతులకు ఇప్పటి వరకు రుణ మాఫీ కాలేదని, ఇంకా తెలంగాణ ప్రభుత్వం సంబురాలు ఎందుకు చేస్తుందో అర్థంకావడంలేదని నాగిరెడ్డిపేట్ మాజీ జడ్పీటీసీ మనోహర్‌రెడ్డి ఎద్దేవా చేశారు. మంగళవారం ఆయన బీఆర్ఎస్ మండల అధ్యక్షుడితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు పూర్తి రుణమాఫీ చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

## కంప్యూటర్ శిక్షణ ఉపయోగించుకోవాలి

రామారెడ్డి, డిసెంబర్ 3 : గ్రామీణ ప్రాంత విద్యార్థులు పీపుల్స్ ఫర్ ఇండియా వారు అందిస్తున్న కంప్యూటర్ శిక్షణ తరగతులను ఉపయోగించుకొని కంప్యూటర్ జ్ఞానాన్ని పొందాలని రామారెడ్డి ఎంఈవో ఆనంద్‌రావు మంగళవారం అన్నారు. నెల రోజుల క్రితం సూరజ్ పబ్బతి స్థాపించిన పీపుల్స్ ఫర్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ గా రేపల్లి అరవింద్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు రామారె